విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

సీపీఐ డిమాండ్లపై స్పందించిన పౌరసరఫరాల సంస్థ

విశాలాంధ్ర -భీమవరం: అకాల వర్షాలతో పంట నష్టపోయిన దాళ్వా రైతులను తక్షణమే ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు నేతృత్వంలో జిల్లా ప్రతినిధి బృందం చేసిన విజ్ఞప్తికి జిల్లా అధికార యంత్రాంగం స్పందించింది. జిల్లాలో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ గత సోమవారం భీమవరం కలెక్టరేట్ స్పందనలో సీపీఐ జిల్లా సమితి డీఆర్వోకు వినతిపత్రం సమర్పించింది. సీపీఐ వినతికి స్పందిస్తూ పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్

టి.శివరామ ప్రసాద్ సీపీఐ డిమాండ్లపై పౌరసరఫరాల సంస్థ తీసుకున్న చర్యలు వివరిస్తూ గురువారం నోట్ ను సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావుకు భీమవరం గునుపూడిలోని తన నివాసమందు పౌరసరఫరాల సంస్థ ఉద్యోగి చరణ్ అందచేశారు. మే 8వ తేదీన భీమవరంలో జిల్లా కలెక్టరేట్ స్పందనలో సీపీఐ జిల్లా సమితి ఇచ్చిన వినతి పత్రం పై తక్షణమే చర్యలు తీసుకున్నామని 21 రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామని, జిల్లాలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో దళారీ వ్యవస్థను నిర్మూలించామని, పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి అన్ని చర్యలు చేపట్టామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ లేఖలో వివరించారు.

గవర్నర్ పర్యటనకు ఏర్పాట్లు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : ఈనెల 12వ తేదీ శుక్రవారం జరిగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు యస్.అబ్దుల్ నజీర్ పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తాడేపల్లి గూడెం మండలం వెంకట్రామన్న గూడెంలోని డాక్టర్ వై ఎస్ ఆర్ హార్టికల్చరు యూనివర్సిటీలో ఐదవ

స్నాతకోత్సవానికి విచ్చేయనున్న ఆంధ్రప్రదేశ్ గవర్నరు, యూనివర్సిటీ కులపతి పర్యటనపై సంబంధిత అధికారు లతో జిల్లా కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ తాడేపల్లిగూడెం మండలం వెంకట రామన్నగూడెం లోని డాక్టర్ వైయస్సార్ ఉద్యానవన విశ్వవిద్యా లయం 5 వ స్నాత కోత్సవం కు విచ్చేస్తున్న రాష్ట్ర గవర్నరు, విశ్వవిద్యాలయ కులపతి ఎస్ అబ్దుల్ నజీర్ పర్యటన సంబంధించి ఎటువంటి లోటు పాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు . వేసవికాలం దృష్ట్యా మంచినీరు, అత్యవసర మందులు సిద్ధం చేసుకోవాలని, స్నాతకోత్సవం జరిగే ప్రాంతంలో కూలర్లు, ఏసీలు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎస్పి మేరీ ప్రశాంతి, విశ్వవిద్యాలయ ఉపకులపతి టి. జానకిరామ్, రిజిస్టర్ బి.శ్రీనివాసులు, ఆర్‌డివో దాసిరాజు, జిల్లా అధికారులు, విశ్వవిద్యాలయ సిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర- కొయ్యలగూడెం: యోగ చేయడం వలన శరీర భాగాలన్నీ ఆరోగ్యకరంగా ఉంటాయని రోటరీ క్లబ్ డైరెక్టర్ ఎస్. బి.జి. శేఖర్ తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాల యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో గురువారం విద్యార్థినీ విద్యార్థులకు యోగా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లా

డుతూ యోగ చేయడం ద్వారా శరీరంలోని అన్ని అవయవాలు చురుకుగా పని చేస్తాయని, ప్రతిరోజు యోగా చేయడం అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్ పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - కలిదిండి: విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన కలిగి ఉండాలని డి.వి నరసయ్య అన్నారు. గురువారం స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబి రంలో విద్యార్థులకు పుస్తక పఠనం, కథలు చెప్పడం, కమ్యూనికేషన్ స్కిల్స్ పై వివరించారు. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ శాఖ అధికారి జె. రమేష్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేన్సర్ విద్యార్థికి పధ్నాలుగు లక్షల సాయం

విశాలాంధ్ర -భీమవరం: ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ద్వితీయ సంవ త్సరం విద్యార్థులు కేన్సర్‌తో బాధపడు తున్న తమ సహచర విద్యార్థి ధరావత్ శ్రీరామ్ నాయక్ వైద్య చికిత్సలు నిమిత్తం పధ్నాలుగు లక్షల రూపాయలు గురువారం కళా శాలలో అందచేశారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తమ మిత్రుడిని

బ్రతికించేందుకు " హెల్పింగ్ హాండ్స్ సి.ఎస్.సి" పేరిట ఒక బృందంగా ఏర్పడి సేకరించిన నగదును బాధిత విద్యార్థి తల్లిదండ్రులకు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.మురళీకృష్ణమరాజు చేతుల మీదగా అందించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మురళీకృష్ణ రాజు మాట్లాడుతూ తమ విద్యార్థులు చేపట్టిన బృహత్ కార్యక్రమం గొప్పదని వీరి స్ఫూర్తి తో మరింత మంది ముందుకు వచ్చి సమాజానికి తమవంతు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి తల్లిదండ్రులు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి.చంద్రశేఖర్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

ఉపయోగపడుతున్న వేసవి శిక్షణా తరగతులు

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెంలోని గ్రంథాల యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులు విద్యార్థు లకు ప్రయో జనం కలిగిస్తుం దని పలువురు పేర్కొంటున్నారు. శిక్షణా తరగతుల్లో పాల్గొనే విద్యార్థు

లకు ప్రతీరోజూ ఒక అంశంపై శిక్షణ ఇస్తున్నారు. దాదాపు 30 మంది విద్యార్థులు శిక్షణా తరగతులకు హాజరవుతున్నారు. నీతి కథలు, మహాభారత కథలు, జనరల్ నాలెడ్జ్, లెక్కలు, ఇంగ్లీషు, తెలుగు చదవటం, రాయటం నేర్పిస్తున్నారు. వేసవి సెలవుల్లో పిల్లలు ఇళ్ళ వద్ద నిరుపయోగంగా ఉండకుండా శిక్షణా తరగతులకు పంపించటం వల్ల విజ్ఞానాన్ని పెంచుకోవటానికి దోహదపడుతుందని తల్లిదండ్రులు అంటున్నారు. జూన్ 11వ తేదీ వరకు జరిగే శిక్షణా తరగతుల నిర్వహణకు స్థానిక పెద్దలు, పలువురు ఉద్యోగులు ప్రోత్సాహం అందిస్తున్నారు.

సెగలుగక్కుతున్న సూర్యుడు- అల్లాడుతున్న జనం

- పెరిగిన ఉష్ణోగ్రతలకు తోడు విద్యుత్ కోతలు
- గ్రామాల్లో తాగునీటి ఎద్దడి
- శీతల పానీయాలకు గిరాకి

విశాలాంధ్ర -మండవల్లి : ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరగటంతో సూర్యతాపానికి జనం విలవిల్లాడుతున్నారు. ఎండలకు తోడు అడపా దడపా కరెంటు కోతలు తోడుకావటంతో జనం ఆపసోపాలు పడుతున్నారు. స్తోమత ఉన్న వారు ఏసీలు, కూలర్ల నడుమ ఉపశమనం పొందు తుండగా పేద వర్గాలు చెట్ల నీడన కాలక్షేపం చేస్తున్నారు. ముఖ్యంగా ఎండల ధాటికి చిన్నారులు, వృద్ధులు తల్లడిల్లుతున్నారు.

శీతలపానీయాలకు గిరాకి: ఎండల తీవ్రత పెరిగిపోతుండటంతో శీతల పానీయాల దుకాణాల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నది. పల్లెల్లో దుకాణ సముదాయాలతో పాటు రహదారుల వద్ద ఉన్న భారి వృక్షాల చెంతన చెరుకురసం, జ్యూస్‌ల వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. కరెంటు కోతల నడుమ జనరేటర్లతో దుకాణాలు నడుపుతున్నామని శీతలపానీయాల దుకాణదారులు అధిక ధరలు వసూలు చేస్తూ సొమ్ముచేసుకుంటున్నారు.

తాగునీటికి కష్టాలు : పలు గ్రామాల్లో తాగునీటి చెరువుల్లో నీరు రోజురోజుకు గణనీయంగా తగ్గుతోంది. దీనికి తోడు గ్రామాల్లో తాగునీటి సరఫరాలో లోపాలు కారణంగా ఫిల్టరు కాకుండానే కుళాయిల ద్వారా నీరు పంచాయతీ సిబ్బంది సరఫరా చేయటంతో కలుషిత నీరు తాగలేక జనం ఆర్వో ప్లాంట్ల వద్దతాగునీటిని కొనుగోలు చేస్తున్నారు.

కొబ్బరి బొండాం, పుచ్చకాయలకు పెరిగిన గిరాకి: ఏ వయసు వారికైనా ఆరోగ్యప్రదాయినిగా ఉన్న కొబ్బరి బొండాం పల్లెల్లోను కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించాయి. ఒక నాడు పాడి పంట నడుమ తుల తూగే పల్లెల్లో చేపల చెరువులు విస్తరిస్తుండటంతో అనాదిగా పచ్చదనానికి ప్రతీకలుగా ఉన్న కొబ్బరి చెట్లు అంతరిస్తున్నాయి. వేసవి తాపాన్నుంచి గట్టెక్కి కొబ్బరినీళ్లతో ఉపసమనం పొందాలని పలువురు ఆతృతగా కొబ్బరి బొండాల దుకాణాలకు వెళ్తున్నా ధరలు చుక్కలు చూపుతున్నాయి. పల్లెల్లోనే కొబ్బరి బొండాం పది హేను రూపాయలు పలుకుతుండగా పట్టణాల్లో కొబ్బరి నీరు లీటరు అరవై రూపాయలకు చేరింది. జనం ఎండల తీవ్రతకు తల్లడిల్లిపోతున్నారనటంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

విశాలాంధ్ర- నూజివీడు టౌన్: రాష్ట్రంలో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను పట్టణంలోని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ నూజివీడు శాఖ గురువారం ఒక ప్రకటనలో ఖండించింది. దాడులకు నిరసనగా నూజివీడు బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. అందుకు ఐ ఏ ఎల్ నూజివీడు శాఖ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఐఏఎల్ నూజివీడు శాఖ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు గోళ్ళ ప్రసాద్ రావు, ఇందుపల్లి సత్య ప్రకాష్ లు మాట్లాడుతూ న్యాయవ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రణాళిక బద్ధంగా చేస్తున్న దాడులుగా భావిస్తున్నామన్నారు. న్యాయవాదులందరూ ఇటువంటి చర్యలు ఖండించాలన్నారు. న్యాయ వ్యవస్థను కాపాడుకునేం దుకు కక్షి దారులు, ప్రజలు సహకరించాలని సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.

బాల్య వివాహానికి పాల్పడితే కఠిన చర్యలు

విశాలాంధ్ర-టి నరసాపురం: బాల్య వివాహానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని బొర్రంపాలెం సర్పంచ్ కలపర్తి వెంకటేశ్వరమ్మ తెలిపారు. బొర్రంపాలెం గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు అంగన్వాడీ సూపర్ వైజర్ జి.ఉషారాణి అధ్యక్ష తన గురువారం

నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహం చేయడం వలన బాలిక ఆరోగ్యం దెబ్బతిని దీర్ఘకాలిక సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. బాల్య వివాహం చట్ట విరుద్ధమని, బాల్య వివాహానికి సహకరించిన వారు, తల్లిదండ్రులు ప్రోత్సాహించిన వారు శిక్షింపబడ తారని ఆమె తెలిపారు.బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండిన తరువాత నే వివాహం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - లింగపాలెం : అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ ఉద్యోగులపై చట్టపరంగా చర్యలు ఉంటాయని సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హెచ్చరించారు. లింగ పాలెం మండలంలో పర్యటించిన ఈయన పలు ఫిర్యాదులను తనిఖీ చేశారు. ధర్మాజీగూడెంలో గ్రామ రెవెన్యూ అధికారి దుర్గారావు అవినీతికి పాల్పడి తప్పు పొజీషన్ సర్టిఫికెట్ ఇచ్చాడని ఫిర్యాదు రావటంతో దీనిపై దర్యాప్తు చేశారు.

దర్యాప్తులో వాస్తవాలు వెలుగు చూడటంతో రెవెన్యూ అధికారిపై చర్యలు తీసుకుంటానని అన్నారు. టీసీహెచ్‌ఆర్ పాలెంలో దండుదారి భూవివాదాన్ని పరిశీలించారు. సమస్య పరిష్కారానికి ఉభయులు సహకరించాలని కోరారు. తిమ్మక్కపాలెంలో ఇంటి స్థల వివాదంపై తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణను అడిగి తెలుసుకున్నారు. వివాదాలకు తావివ్వకుండా రెవెన్యూ ఉద్యోగులు విధులు నిర్వర్తించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ప్రతీ ఉద్యోగి ఉండాలని అన్నారు.

ఎండోమెంట్ అధికారిగా సంధ్యాదేవి

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పీవీ పెద్దిరాజు కుమార్తె సంధ్యాదేవి ఏపీపీఎస్సీ ఎండోమెంట్ ఈవో పోస్టుకు నిర్వహించిన పరీక్షల్లో విజయం సాధించింది. రాష్ట్ర మొత్తం మీద 60 పోస్టులకు గాను ఏపీపీఎస్సీ నిర్వహించిన పోస్టులలో ప్రిలిమినరీ పరీక్షలో సుమారు మూడు లక్షల మంది పరీక్షలు వ్రాయగా 3వేల మందిని ఎంపిక చేసింది. 2023 ఫిబ్రవరిలో నిర్వహించిన పరీక్షలలో 59 మందిని ఎంపిక చేసింది. అందులో సంధ్యాదేవి

ఒకరు. ఆమె ప్రస్తుతం పంచాయతీ సెక్రటరీగా చిన్న వెల్ల మెల్లిలో పనిచేస్తు న్నారు. సంధ్యాదేవిని ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, గ్రామ సర్పంచ్ బండారు సింధు మధుబాబు, ఉంగుటూరు మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముప్పన భుజంగరావు, ఉంగు టూరు మండలం ఎంపీటీసీ చాంబర్ అధ్యక్షులు బండారు నాగరాజు అభినందించారు.

మహారాజశ్రీ విజయవాడ అయిదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. నెంబర్. 360 / 2020

బిట్వీన్ :
ఐసిఐసి బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ,
రిప్రజెంటెడ్ బై జిపిఎ హోల్డర్, విజయవాడ. - వాది

మరియు

కలిదిండి పెద్ది రాజు, S/o. సత్యనారాయణరాజు, నివాసం: డోర్ నెం. 1-115, మొదటి వీధి, టెలికాం నగర్, ఆబేద అపార్ట్మెంట్ ఎదురుగా, సత్రంపాడు, ఏలూరు-534007. - ప్రతివాది

పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదులకు దావా సమన్లు అందజేయు నిమిత్తం **ది.26.06.2023వ** తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాదులు వాయిదా రోజు **ఉదయం.గం.10.30 ని.లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మానము కాబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.

వాయిదా తేదీ : 26.06.2023
(కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)

కునుకు రాజశేఖర్,
వాది తరుపు అడ్వకేట్, గాంధీ నగర్,
విజయవాడ-520003

పాస్‌పోర్టు పోయినది

ఏలూరు జిల్లా నిడమర్రు మండలం నిడమర్రు గ్రామానికి చెందిన **తాడి దానిరాజు, తండ్రి కృష్ణ** అను నేను నా యొక్క **పాస్ పోర్టునెంబర్ : R0731585** గల పాస్‌పోర్టును జిరాక్స్ నిమిత్తం **ది. 06- 05 -2023** తేదీన మా ఇంటి నుండి ఒరిజినల్ పాస్ పోర్టు కవర్‌లో పెట్టుకుని నిడమర్రు సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికితే నా అడ్రస్‌కు అందజేయగలరు.

తాడి దానిరాజు, తండ్రి తాడి కృష్ణ,
నిడమర్రు గ్రామం, నిడమర్రు మండలం,
ఏలూరు జిల్లా 534195,
సెల్ నెం:9701330065.

గృహనిర్బంధం సిగ్గుమాలిన చర్య

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

విశాలాంధ్ర-ఏలూరు: అక్రమ అరెస్టు, గృహనిర్బంధం సిగ్గు మాలిన చర్య అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ అన్నారు. గురువారం తన గృహానికి వచ్చి అరెస్టు చేస్తున్నట్లు పోలీసు శాఖ

సమాచారం ఇవ్వడంతో కారణం తెలియజేయమని ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక నీళ్లు నములు తున్నారని ఎద్దేవా చేశారు. అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండించారు. ప్రజా స్వామ్యంలో భావ ప్రకటనా స్వేచ్ఛ ప్రాథమిక హక్కు అని, వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నదని విమర్శించారు. ర్యాలీలు, బహిరంగ సమావేశాలు, నిరసన తెలిపే హక్కు లేకుండా ప్రభుత్వం చీకటి జీవో నం1 విడుదల చేసిందన్నారు. దీనిపై హైకోర్టు ప్రభుత్వానికి చివాట్లు పెట్టినా చీమకుట్టినట్లయినా లేదన్నారు. ప్రభుత్వం, పోలీసు శాఖ తమ దుందుడుకు చర్యలను విరమించుకోవాలని హితవు పలికారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్బంధాలను లెక్క చేసే ప్రసక్తే లేదని పోరాటాలు కొనసాగిస్తామని ప్రభాకర్ హెచ్చరించారు.

చెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాలు : చికిత్స పొందుతూ మృతి

విశాలాంధ్ర- ముసునూరు: మామిడి కాయ కోతలకు వెళ్లి చెట్టు ఎక్కి చెట్టు పై నుండి పడి చికిత్స పొందుతూ మరణించిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా ధర్మాజీగూడెం గ్రామానికి ఈదర సుబ్బరాజు గత నెల 24వ తేదిన ముసునూరు మండలం రమణక్కపేట గ్రామానికి చెందిన ఉప్పేశ్రీను తోటలో మామిడి కాయలు చెట్టు పై నుండి కోస్తుండగా పడిపోవడంతో,ఆ చెట్టు క్రింద వున్న రాయి తగలి ,తలకు బలమైన గాయం కావడంతో రమణక్కపేట ఆర్ఎంపి డాక్టర్ వద్దకు తీసుకువెళ్లి వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం నిమిత్తం ధర్మాజీగూడెం ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ వైద్యం వికటించగా, మరింత మెరుగైన వైద్యం నిమిత్తం ఏలూరు జిల్లా ప్రభుత్వంఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడ వైద్యం పొందుతూ మే నెల పదో తేదీన ఇంటికి తీసుకువస్తుండగా,మార్గమధ్యలో మృతి చెందాడు. భార్య ఈ.ఝాన్సీ ముసునూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,ఎస్ఐ యం.కుటుంబరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిమెళలో త్రాగునీరు సరఫరా చేయాలి

విశాలాంధ్ర-పెంటపాడు: పరిమళ గ్రామంలో ప్రారంభంలో ఉన్న బీసీ కాలనీలో తాగునీరు లేక వారం రోజుల నుంచి అక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కలింగ లక్ష్మణరావు అన్నారు. గురువారం ఉపాధి

కూలీలతో సమావేశమై వస్తుండగా ఖాళీ బిందెలతో మహిళలు ఎదురుచూస్తున్నారు దాన్ని గమనించి వారిని అడుగగా వారి సమస్య ఆయనకు వివరించారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీరు ప్రజలకు అందించడంలో అధికార యంత్రాంగం సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. దానివల్ల గ్రామంలో నీరు అందించడంలో విఫలం అయ్యారని అన్నారు. వేసవి దృష్ట్యా తాగునీరు విషయంలో ముందస్తు చర్యలు లేకపోవడం వల్లే ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని విమర్శించారు. తక్షణమే బీసీ కాలనీకి, గ్రామానికి త్రాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం చేయకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ కాలనీ మహిళలు పాల్గొన్నారు.

రైతు పోరుబాట జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తణుకు: ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు రైతు పోరుబాట పాదయాత్ర లో పాల్గొంటారని, ఈ రైతు పోరుబాట పాదయాత్ర కు ప్రజలందరు మద్దతుగా నిలిచి విజయవంతం చేయాలని టిడిపి తణుకు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఉదయం 8 గంటల నుండి నియోజకవర్గంలోని ఇరగవరం గ్రామం నుండి తణుకు పట్టణం వై జంక్షన్ వరకు సుమారు 12కిమీ..పాదయాత్ర కొనసాగుతుందని పాదయాత్ర అనంతరం సాయంత్రం 5 గంటలకు వై జంక్షన్ వద్ద గల ఎం బి ఏ కాలేజ్ ఆవరణలో బహిరంగ సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని ప్రజలు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చంద్రబాబుకు రైతులపై సవతి తల్లి ప్రేమ

విశాలాంధ్ర-తణుకు: వ్యవసాయం వేస్ట్ అన్న చంద్రబాబు, రైతులపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.వైసీపీ ప్రభుత్వంలో

ముఖ్యమంత్రి జగన్ రైతులకు పెద్ద పీట వేశారని,ప్రణాళికాబద్ధంగా రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తూ ప్రజలందరి మన్ననలు పొందుతున్నారని తెలిపారు. పోరుబాట కార్యక్రమం ఒక బూటకం అని దుయ్యబట్టారు. పోలీసులు అరెస్ట్ చేయకుండా ఊరూరా తిరుగుతూ కాలం గడుపుతున్నాడని,స్టేలు తెచ్చుకొని పబ్బం గడుపుకొనే వ్యక్తి చంద్రబాబు అని విమర్శించారు. అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులకు ఎటువంటి నష్టం రాకుండా ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.రైతు పోరు బాట చేసే హక్కు చంద్రబాబు కు లేదని విమర్శించారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై

కళారూపాలతో విస్తృత ప్రచారం

విశాలాంధ్ర -ఏలూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలు, అధిక ధరలపై కళారూపాలను తయారుచేసి విస్తృత ప్రచారం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి కళాకారులు శిక్షణ పొందాలని ఏపీ ప్రజా నాట్య మండలి ఏలూరు జిల్లా కన్వీనర్ బళ్ళ కనక దుర్గారావు పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి

భవనంలో ఏపి ప్రజానాట్యమండలి జిల్లా ముఖ్యుల సమావేశం పిట్టా వీరయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కనకదుర్గారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, మతోన్మాద విధానాల వలన జరిగే నష్టాలను ప్రజానీకానికి తెలియజేసే విధంగా సరళమైన భాషలో కథలు రూపొందించి వాటిని ప్రజా సమూహాలలో ప్రదర్శించుటకు ప్రజానాట్య మండలి కళాకారులు సిద్ధం కావాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల గ్యాస్, పెట్రోల్, డీజిల్, ధరల పెంపుదల కారణంగా ప్రజలు పడుతున్న ఆర్థిక ఇబ్బందుల్ని తెలియపరిచే విధంగా కళాకారులు ప్రదర్శనలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ నెల 21,22 తేదీలలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి కళాకారులకు ఏలూరులో శిక్షణ ఇవ్వాలని సమావేశం నిర్ణయించిందని దుర్గారావు తెలిపారు. ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా ఇన్చార్జి బండి వెంకటేశ్వరరావు, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రజానాట్యమండలి కళారూపాలు తగ్గుముఖం పట్టాయన్నారు. జిల్లాలో ప్రజానాట్యమండలి నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ప్రజానాట్యమండలి నిర్మాణానికి సిపిఐ ఏలూరు జిల్లా పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి కళాకారులు భజంత్రీ శ్రీనివాసరావు, గేదెల నాగేశ్వరరావు, ఎం.వి. చారి మాట్లాడారు. బాల కళాకారిని ఉప్పులూరి లక్ష్మీ అరుణ పాడిన విప్లవ గీతాలు సమావేశాన్ని ఉత్సాహపరిచాయి.

పట్టణాభివృద్ధికి కృషి

విశాలాంధ్ర -భీమవరం టౌన్: భీమవరం పట్టణ అభివృద్ధికి అన్ని విధా లుగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు గురువారం

పట్టణంలోని 7వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించ నున్న రజకుల పేటలోని రజకుల కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ. 38 లక్షలతో కముజువారిపాలెం నందు నిర్మించే ఇంటర్నల్ సిసి రోడ్లు, సిసి డ్రెన్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్నంలోని ప్రతి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఈ వార్డు ప్రజల ఆకాంక్షను నెరవేర్చినట్టు పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయం

విశాలాంధ్ర-ముదినేపల్లి : విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడం అభినందనీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పేర్కొ న్నారు. ముదినేపల్లి మండ లంలో వివిధ పాఠశాలల్లో పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన పలువురు విద్యార్థినీ విద్యార్థు లను ముదినేపల్లి ఎస్సై

షణ్ముఖ సాయి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు వి కన్వెన్షన్ హాల్లో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు వారి ఉపాధ్యాయులు అభినందనీయులన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న పోలీసులను అభినందిస్తున్నానన్నారు. విద్యార్థులను శాలువ, మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాచూరి రాధ, కైకలూరు రూరల్ సీఐ వైవివిఎల్ నాయుడు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీమా పథకాలతో కుటుంబానికి ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-మండవల్లి: బీమా పథకాలు విపత్తు సమయంలో కుటుంబానికి ఆర్థిక భరోసానిస్తాయని మండవల్లి ఇండియన్ బ్యాంకు శాఖ మేనేజరు బి.దుర్గారావు అన్నారు. బ్యాంకు పరిధిలోని తక్కెళ్ల పాడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు, బీమా పథకాల ప్రయోజనాలపై

అవగా హనా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్‌జ్యోతిబీమా యోజన,ప్రధానమంత్రి సురక్షబీమా యోజన ద్వారా తక్కువ ప్రీమియంతో రెండు నుండి నాలుగు లక్షల వరకు బీమారక్షణ వర్తిస్తుందన్నారు. ఏడాదికి 456 రూపాయలతో సహజమరణానికి రెండు లక్షలు, ప్రమాదవశాత్తు మరణానికి మరో రెండు లక్షలు అదనంగా లభిస్తాయన్నారు. బ్యాంకు పరిధిలోని గ్రామాల్లో చైతన్య సదస్సులు నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని విపత్తు సమయంలో సకాలంలో బీమా పరిహారాన్ని కుటుంబసభ్యులకు అందిస్తున్నామన్నారు. సమావేశంలో కార్యదర్శి ఎం.కొండలు, సచివాలయ ఉద్యోగులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి తహసీల్దార్ సస్పెన్షన్

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : కోర్టు ధిక్కరణ కేసులో జీలుగుమిల్లి తహసీల్దార్ గద్దం ఎలేషాను గురువారం జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సస్పెండ్ చేశారు. మండలంలోని దర్బ గూడెం గ్రామంలో భూ వివాదంలో ఎలేషా కోర్టు ధిక్కరణకు పాల్పడినట్లు రుజువు కావడంతో జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు.

సమావేశాన్ని బహిష్కరించిన వార్డు సభ్యులు

విశాలాంధ్ర-మండవల్లి: కానుకొల్లు గ్రామపంచాయతీలో గురువారం జరిగిన సాధారణ సమావేశంలో వార్డు సభ్యులు కాని బయట వ్యక్తులు దౌర్జన్యం చేయ టానికి ప్రయత్నం చేయడంతో సమావేశాన్ని బహిష్కరించామని ఉపసర్పంచ్ కుందేటి నాగేశ్వరరావు, మరో అయిదుగురు సభ్యులు, ఎంపిటిసి సభ్యురాలు పి.మీనాకుమారిలు ఒక ప్రకటనలో తెలిపారు. మినిట్సు పుస్తకంలో తమ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా వ్రాసుకోకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు వినతి పత్రాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-ఏలూరు: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా ఈ నెల13వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి తెలిపారు. గురువారం ఏలూరు జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయం సేవాధికారి సంస్థ భవనంలో న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి జి. రాజేశ్వరి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి సి.పురుషోత్తమకుమార్ ఆధ్వర్యంలో ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా 31 బెంచీలు ఏర్పాటు చేయడం జరిగిందని, తెలిపారు. కక్షి దారులు జాతీయ లోక్ అదాలత్ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవడం ద్వారా డబ్బు, సమయం ఆదావుతుందని తెలిపారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-చాట్రాయి: ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులు మొక్కజొన్నలు అమ్ముకొని లబ్ధి పొందాలని చాట్రాయి తహసీల్దార్ విశ్వనాథరావు కోరారు. గురువారం మండల కేంద్రమైన చాట్రాయి గ్రామంలోని సొసైటీలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వింటాలు జొన్న రూ.1962 లకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మొక్కజొన్న రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. శివశంకర్, పిఏసిఎస్ అధ్యక్షులు దామెర బుచ్చిబాబు, సీఈవో పాకాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో సాగు ఖర్చుల నియంత్రణ

విశాలాంధ్ర-మండవల్లి: భూమి ఆరోగ్యంగా ఉంటేనే పంటల సాగు ఆశాజనకంగా ఉండి సాగుదారుల కుటుంబాలు సంతోషాలతో ఉంటాయి. భూమిలో పోషకాల శాతాన్ని తెలుసుకునేందుకు ప్రతి రైతు భూసారపరీక్షలను చేయించాలి. భూసార పరీక్షలతో నేలలో పోషకాలు ఎంత మేరున్నాయి, పైర్లుకు ఎంతమేర ఎరువులు ఏమోతాదులో వేయాలో తెలుస్తుంది. వ్యవసాయశాఖ వారు సైతం సాగు గ్రామాల్లో పెద్ద ఎత్తున భూసార పరీక్షలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తు రైతులను చైతన్యం చేస్తున్నారు. భూసార పరీక్షలను ఉచితంగా చేయటమే కాకుండా వాటి ఫలితాలను సకాలంలో అందిస్తుంటారు.నేల ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు భూమిలో సత్తువ పెరిగేలాగా చర్యలు తీసుకుని నేలలో సేంద్రీయ పదార్థాల నిల్వలు సమృద్ధిగా ఉండేలాగా జాగ్రత్తలు తీసుకోవాలి. వేసవి లోతు దుక్కులు చేపట్టడం ,తొలకరి వానలకు పచ్చిరొట్ట పైర్లను పెంచటం ,పూత దశలో భూమిలో కలియదున్నటం చేయాలి. పొలాలకు పశువుల ఎరువు, పెంటపోగు వ్యర్థాలు, గొర్రెలు,మేకలు వ్యర్థాలను తరలించి దుక్కిలు చేయటం వల్ల మొక్కలకు అవసరమైన నత్రజని,భాస్వరం,పొటాష్‌లు లభిస్తాయి.పైర్లు చీడపీడల ఉధృతిని తట్టుకుని ఆరోగ్యకరంగా ఉండటమే కాకుండా పంట ఉత్పత్తులు నాణ్యంగా ఉంటాయి. భూమిలో సేంద్రీయ పదార్ధాలు ఉండటం వల్ల పైర్లకు ఎరువుల వాడాకాన్ని తగ్గించి సాగు ఖర్చులను నియంత్రించవచ్చు. సస్యరక్షణ ఖర్చులను అదుపు చేయవచ్చు.అర్భికెల ద్వారా ఖరీఫ్‌సాగుకు ముందే భూసార పరీక్షల ప్రాముఖ్యతపై అధికారులు సమావేశాలు చేపట్టి సాంకేతికసాగుపై అవగాహన కల్పిస్తున్నారు.

దోమల ద్వారా వచ్చే వ్యాధులు తరిమికొట్టాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు గ్రామంలో కిటక జనీత వ్యాధులు నివారణలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆరోగ్య సహాయకుడు నామాల రాజు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని దోమలద్వారా వచ్చే వ్యాధులను తరిమికొట్టాలని ఈ రోజు జరుగుతున్న ఫీవర్ సర్వే కార్యక్రమ పరిశీలన వెక్టార్ కంట్రోల్, హైజీన్ కార్యక్రమముల పై క్షేత్ర స్థాయి లో పరిశీలించడం జరిగింది.వెక్టర్ కంట్రోల్ అండ్ హైజీన్ మొబైల్ యాప్ లో నవీకరించుట జరిగింది. స్థానిక అంగన్వాడీ కేంద్రంలను సందర్శించి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శివకుమారి, ఆశాల కార్యకర్త టి వరలక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ జి.మేరి గోల్డ్, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న జనసేన ధర్మరాజు

విశాలాంధ్ర- నిడమర్రు: నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామానికి చెందిన గురుజు పరమేశ్వరరావు, వరలక్ష్మి దంపతుల కనిష్ట కుమార్తె శ్రావణి భీమేశ్వరరావు దంపతుల వివాహ వేడుకలో ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు గురువారం పాల్గొన్నారు. అనంతరం నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వాసు రాజు జనసేన నాయకులు,జనసైనికులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ కృషి

విశాలాంధ్ర- కొయ్యలగూడెం : కార్యకర్తల సంక్షేమం కోసం టిడిపి కృషి చేస్తుందని టిడిపి మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్ పేర్కొన్నారు. కొయ్యలగూడెం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త ఆకునూరి నర్సయ్య ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో గురువారం పార్టీ నాయకులు నరసయ్య గృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులు యోగక్షేమాలు తెలుసుకొని ఆయనకు రూ.2500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ పార్టీ ఎదుగుదలకు, పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని పార్టీ ఎన్నడూ మర్చిపోదని కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ, మండల మాజీ ప్రధాన కార్యదర్శి రాచూరి మదన్, షేక్.సిద్దు, సీతారాములు,పారేపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఈదురు గాలులతో నేల కూలిన చెట్లు

విశాలాంధ్ర-భీమడోలు: మండలంలో గడచిన 3 రోజులుగా విపరీతమైన ఎండతో కూడిన ఉక్కపోతతో హడలెత్తించిన వాతావరణం గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఒక్కసారిగా మారిపోయింది. భీమడోలు, కురెళ్ళగూడెం, పూళ్ళ గ్రామాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో భయంకరమైన ఈదురుగాలులు అరగంటపాటు హెూరెత్తించాయి. పూళ్ళ-ఎం.ఎం.పురం గ్రామాల మార్గమధ్యంలో చెట్లు, విద్యుత్ స్తంబాలు ఈదురుగాలుల దాటికి నేలకూలగా గ్రామాల్లో పలుచోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ గుర్తించాలి

విశాలాంధ్ర - లింగపాలెం : గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తేవాలనే లక్ష్యంతో రేమెళ్ళ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రతీ ఏటా ములగలంపాడులో నిర్వహిస్తున్నామని గ్రామ సర్పంచ్ ఇనుగంటి రాజేష్ తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాల నేది తన సోదరి దివంగత సునీత ఆశయమని, ఆ ఆశయాన్ని కుటుంబ సభ్యులుగా తాము నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. క్రికెట టోర్నమెంట్‌ను మహనీయుడైన అంబేద్కర్ జయంతి రోజున ప్రారంభిస్తున్నామని ఈయన తెలిపారు. దాదాపు నెల రోజులు పాటు జరిగిన ఈ టోర్నమెంట్‌లో చింతలపూడి టీమ్ మొదటి స్థానం సాధించింది. ఈ టీమ్‌కు దివంగత సునీత భర్త రామారావు రూ. 25 వేలు, ద్వితీయ స్థానం సాధించిన ములగలంపాడు ఎ జట్టుకు సర్పంచ్ రాజేష్ రూ. 10 వేలు, తృతీయ స్థానం సాధించిన ములగలంపాడు బి జట్టుకు బెజవాడ సత్యనారాయణ రూ. 3 వేలు నగదును అందించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించటంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సర్పంచ్ ఇనుగంటి రాజేష్‌ను అభినందిస్తూ క్రీడాకారులు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు.

ఉపాధ్యాయ ప్రమోషన్స్ బదిలీలు మేలోనే పూర్తి చేయాలి

విశాలాంధ్ర -కైకలూరు :ఉపాధ్యాయ ప్రమోషన్స్ బదిలీలు మే నెల లోనే పూర్తి చేయాలని డెమోక్రాటిక్ పిఆర్‌టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జీవిఎస్.రామాంజ నేయులు ఓ ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వం ప్రతిసారి వేసవిలోనే బదిలీలు ప్రమోషన్లు చేపడతామని చెబుతున్నా ఆచరణలో చేయలేకపోతున్నాయి అన్నారు. విలువైన విద్యా సంవత్సరం వృధాగా పోతున్నది. ఎప్పుడు బదిలీలు ఎప్పుడు ప్రమోషన్స్ అనే సందిగ్ధావస్తలోనే విద్యా సంవత్సరం గడిచిపోతుంది. పూర్తిగా విద్యార్థులకు చదువు చెప్పే విషయంలో ఉపాధ్యాయులు పూర్తి ధ్యాస ఉంచలేకపోతున్నారని దీనివల్ల ఉపాధ్యాయుల పిల్లలు వారి వారి స్తానాల్లో స్కూల్ లలో జాయిన్ చేసుకోవాలి అని వేసవి అయితే అన్నివిధాలా అందరికీ ఉపయోగకరం అని అన్నారు. వెంటనే ఈ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు ఈ వేసవిలోనే బదిలీలు ప్రమోషన్లు పూర్తిచేసి మీ సచ్చీలతను నిరూపించుకోవాలని కోరారు. విలువైన విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలు ప్రమోషన్లు లేకుండా విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూడాలని కోరుతున్నామని పేర్కొన్నారు.

ఆలోచనలకు పదునుపెడితే అద్భుత ఆవిష్కరణలు

ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రమోద్ పడోలే

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్: విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెడితే అద్భుత ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటాయని ఏపీ నిట్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే సూచించారు. జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏపీ నిట్ ఆధ్వర్యంలో 'ఇన్నోవేషన్ ఇన్ సైన్స్ పర్స్యూట్ ఫర్ ఇన్‌స్పైర్డ్ రీసెర్చ్' అనే అంశంపై రెండు రోజులపాటు నిర్వహించనున్న వర్క్ షాప్‌ను గురువారం ప్రారంభించారు. నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ భారత ప్రభుత్వం ఈ ఇన్స్పైర్ అవార్డులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులను ఎంపికచేసింది. వీరిలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 31 మంది, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 4 చొప్పున ఉన్నారు. ముఖ్య అతిథి ప్రమోద్ పడోలే ఆన్‌లైన్ ద్వారా మాట్లాడుతూ విద్యార్థులను మేలైన మానవ వనరులుగా, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు నిట్ ఆచార్యుల సూచనలు, సలహాలను పాటిస్తూ వారి మార్గదర్శకత్వంలో కొత్త కొత్త ఆలోచనలు, ప్రాజెక్టులతో నూతన అధ్యయనానికి శ్రీకారం చుట్టాలని వివరించారు. ముఖ్య అతిథి, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఇండియా సీనియర్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ వివేక్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న విద్యానగర్లను సద్విని యోగం చేసుకొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. విద్యార్థుల ఆలోచనలు కార్యరూపం దాల్చడానికి తగిన భరోసా, ప్రోత్సాహకాన్ని కల్పించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు.

నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల పరిశోధనలు దేశానికే దిక్సూచి వంటివాని, నూతన పరిశోధనలతోనే వైజ్ఞానిక పురోగతి సాధ్యమవుతుందని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలన్నారు. న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో త్వరలో నిర్వహించనున్న జాతీయస్థాయి ఎగ్జిబిషన్ కు ఈ 35 మంది విద్యార్థులు తరలి వెళ్లనున్నారని వివరించారు. . ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్, ఏపీ ఎడ్యుకేషన్ కౌన్సిల్ స్టేట్ నోడల్ ఆఫీసర్ భాగ్యశ్రీ, ఆచార్యులు డాక్టర్ వి.సందీప్, పి.శంకర్, డాక్టర్ టి.రమేష్, డాక్టర్ పణీకృష్ణ కర్రి, డాక్టర్ కార్తికేయ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

దత్తత పాపలకు తల్లిదండ్రులు మంచి భవితను అందించాలి

- జిల్లా కలెక్టర్ వై ప్రసన్న వెంకటేష్ సూచన

విశాలాంధ్ర-ఏలూరు: దత్తత బేబీలైన సుప్రీత, పూజశ్రీలను అనురాగాలతో, మంచి భవితను అందించాలని దత్తత తల్లి దండ్రులను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కోరారు.గురువారం జిల్లా కలెక్టర్ తమ చాంబరులో దత్తత స్వీకరణ కార్యక్రమంలో భాగంగా చట్ట ప్రకారం అన్ని అర్హతలతో దరఖాస్తు చేసుకున్న కర్ణాటక రాష్ట్రం బెంగుళూరుకు చెందిన ప్రేమనధన్ చంద్రన్ ,సరస్వతీ శేఖర్ దంపతులకు సుప్రీత అను పాపని,తమిళనాడు రాష్ట్రం చెన్నై కు చెందిన మహినాథ్, విజిలి దంపతులకు పూజశ్రీ అను పాపని జిల్లా బాలల సంరక్షణ శిశుగృహలో ఉన్న ఈ ఇరువురి పాపలను జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా దత్తత అధికారైన జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సమక్షంలో వారికి అప్పగించారు. ఆడ శిశువులు దత్తత కొరకు ఈ ఇరువురు దంపతులు 2019 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ పాపలను చట్టపరమైన అన్ని విధివిధానాలు పూర్తి చేసిన పిదప బేబీలను దత్తత స్వీకరిస్తున్న తల్లిదండ్రులకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అప్పగించి వారికి అభినందనలు తెలియజేసి మంచి ఆలనా, పాలనలతో బేబిలకు బంగారు భవితను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ లలిత, డిసిపిఓ సిహెచ్ సూర్యచక్రవేణి, బాలల రక్షణ అధికారి ఆర్ రాజేష్ పాల్గొన్నారు.

కొమ్మారెడ్డి పట్టాభి పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వర రావు పై టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి ఒక ప్రైవేట్ టీవీ ఛానల్ ద్వారా చేసిన అనుచిత వ్యాఖ్యలను చింతలపూడి ఎమ్మెల్యే విఆర్.ఎలీజా తీవ్రంగా ఖండించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం పట్టణ వైసీపీ అధ్యక్షులు పి.పి.ఎన్.చంద్ర రావు అధ్యక్షతన బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎలిజా మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు అండతో టీడీపీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభి రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావుపై దుర్భాష లాడటాన్ని ఎమ్మెల్యే తీవ్రంగా ఖండించారు. సంస్కారం లేకుండా ఒక రాష్ట్ర మంత్రి ని దుర్భాషలాడటానికి పట్టాభి కి సంస్కారం లేదన్నారు. తాము కూడా పట్టాభి కంటే ఎక్కువగా తిట్టగలమని కానీ తమకు సంస్కారం ఉంది కాబట్టి తిట్టడం లేదన్నారు.ఈ సందర్భంగా పట్టాభి పై స్థానిక పోలీస్ స్టేషన్లో ఎమ్మెల్యే ఎలిజా,మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి,జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ రీజియన్ చైర్ పర్సన్ వందనపు సాయి బాల పద్మ,సొసైటీ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వర రావు,ఏలూరు జిల్లా యూత్ అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్,పట్టణ వైసీపీ అధ్యక్షుడు పి.పి ఎన్.చంద్రరావు తదితరులు పట్టాభి పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని సిఐ బాల సురేష్ బాబు,ఎస్ ఐ సాగర్ బాబు లకు ఫిర్యాదు అందచేశారు.

బాధితుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల వితరణ

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : పట్టణానికి చెందిన సతివాడ వెంకట సత్యనారాయణ ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి స్నేహితులైన లూథరన్ హైస్కూల్ 2002-03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ 50 వేలు నగదు, రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను బియ్యం బస్తులను గురువారం బాధిత బాధితుని కుటుంబానికి అందజేశారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని వారు కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

భారీగా ఈదురు గాలులు

విశాలాంధ్ర-వీరులపాడు:మండలంలో గురువారం ఉరుములతో, మెరుపులతో వర్షం పడింది. భారీగా ఈదురు గాలులు వీచాయి. వీరులపాడు మండలంలోని జుజ్జూరు గ్రామంలో బొడ్రాయి సెంటర్ వద్ద చెట్టు కూలిపోవడంతో ప్రధాన రహదారిపై కొద్దిసేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. అల్లూరు గ్రామంలో రైస్ మిల్ వద్ద మర్రిచెట్టు వాలిపోవడంతో కంచికచర్ల-మధిర ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం కలిగింది. కరెంటు తీగలు తెగడంతో మండలంలో అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి బస్టాండ్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే డొక్కా సీతమ్మ చలివేంద్రాన్ని గోపాలపురం నియోజకవర్గం జనసేన అధినేత డి. సువర్ణ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ వేసవిలో దాహార్తి తీర్చేందుకు తమ పార్టీ ఆధ్వర్యంలో

చలివేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరంతరం జూన్ 10వ తేదీ వరకు చలివేంద్రం నిర్వహిస్తామని తెలిపారు. చల్లని త్రాగునీరు, చల్లని మజ్జిగ ప్రయాణికులతో పాటు ఇతరులకు కూడా అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కంబాల సత్తిబాబు జనసేన పార్టీ నేతలు కవల సీతారత్న సూర్యకుమారి చప్పటి శివ నాగ ప్రసాద్ సూరిశెట్టి బాలు జాజిమొగ్గల శ్రీనివాస్ సిద్ధ తాతబ్బాయి కమల అంజి గంటా సురేష్ సలాది వేణుమాధవి అనిల్ మదాల సుందర్ నాగరాజు వెంకి సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్ష చేపట్టిన బోనం

విశాలాంధ్ర - రాజోలు : చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి కావాలని, లోకేష్ పాదయాత్ర విజ యవంతం కావాలి సీనియర్ టిడీపీ నాయకులు

ఆంజన హనుమాన్ దీక్ష చేపట్టారు. 108 రోజులుగా బోనం హనుమాన్ ఆలయంలో పూజలుచేశారు. ఈ సందర్భంగా బోనం మాట్లాడుతూ చంద్రబాబు మరల రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన ఆసరం ఉందన్నారు. లోకేష్ చేపట్టిన 400రోజులు నాలుగు వేల కిలోమీర్ల పాదయాత్ర విజయవంతం కావాలని తాను 108రోజుల ఉపవాస దీక్ష చేపట్టానని అన్నారు. 14వ తేదీన దీక్ష ముగింపు సందర్భంగా హనుమాన్ ఆలయంలో 108 కొబ్బరి కాయలు కొట్టి హెరీమంతో పాటు, లక్షపత్రి పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గోవాలని బోనం కోరారు.

సభా ప్రాంగణం పరిశీలన

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈనెల 22వ తేదీన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పోర్టు శంకుస్థాపన జరగనున్న నేపథ్యంలో గురువారం 4వ డివిజన్లో నీ స్కాట్ గ్రౌండ్ లో జంగిల్ క్లియరెన్స్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సిలార్ దాదా, మాజీ అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోర్ర విటల్‌రావు, కార్పొరేటర్లు, అధికారులు, వైసీపీ శ్రేణులు తదితరులు పర్యవేక్షించారు.

హజ్ యాత్రికుల పై రూ.80వేలు అదనపు భారం

విశాలాంధ్ర-విజయవాడ: హజ్ యాత్రికుల పై రూ.83వేలు అదనపు భారం పడిందని పశ్చిమ నియోజకవర్గ టీడీపీ మైనారిటీ అధ్యక్షుడు షేక్. హబీబ్ అన్నారు.

గురువారం కుద్దుస్ నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో వికేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీ పక్షపాతి అంటున్న జగన్మోహన్ రెడ్డి హజ్ యాత్రకు వెళ్లే హజ్ యాత్రికులకు కేంద్రం సబ్సిడీ తీసేస్తే మీరు ఆంధ్రలో ఉన్న ప్రతి ఒక్క మైనారిటీల పైన 80 వేల రూపాయల భారం పడిందన్నారు. మైనారిటీ నాయకులు గౌస్ మొహిద్దీన్ మీరు ఎం చేస్తున్నారని, దుల్హన్ పథకానికి లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చినా జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు షరతులతో కూడిన పథకం అమలుచేస్తుంటే మీరు నోరు ఎందుకు తెరవట్లేదన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి ఇప్పటి వరకు ఏ ఒక్క ముస్లిం మైనారిటీకి కూడా ఒక్క రూపాయి అందలేదని తెలిపారు.. ఈ కార్యకమంలో పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి షేక్ రియాజ్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఎండి అహకలక్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు సయ్యద్ ఫయాజ్ హుస్సేన్, 53వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ తారిక్ అజీజ్, కార్యనిర్వహణ కార్యదర్శి షేక్ బడేషా, షేక్ ఫకృద్దీన్ పాల్గొన్నారు.

ఐదు వేల కోసం ఆత్మహత్య

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ఐదు వేలు ఇవ్వలేదని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన గురువారం విజయవాడ పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పటమటకు చెందిన బీ.విష్ణువర్ధన్(29), లీలాకు ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. విష్ణువర్ధన్ బీటెక్ పూర్తి చేసి ఇంటి వద్ద ఖాళీగా ఉన్నాడు. భార్య డిజైనర్‌గా పనిచేస్తుంది.

ఈనెల 10వతేదీ అర్ధరాత్రి మద్యం మత్తులో విష్ణు భార్యకు ఫోన్ రిపేర్ కోసం రూ.5వేలు అడిగాడు. ఈవిషయంలో భార్యభర్తలకు చిన్నపాటి గోడవ జరిగింది. దీంతో ఇంటి పై ఉన్న పెంట్ హౌస్‌లో వెళ్లిపడుతున్నాడు.ఎంతసేపటికి కిందకు రావడంతో పైకి వెళ్లి చూడగా ఫ్యానుకు ఉరేసుకుని వేలాడుతున్నాడు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలను సేకరించారు. ఈ మేరకు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

14న జీ సరిగమప గ్రాండ్ ఫినాలే

విశాలాంధ్ర-కాకినాడ: జీ తెలుగు పాపులర్ నాన్ ఫిక్షన్ షో సరిగమప గ్రాండ్ ఫినాలే మే 14వ తేదీ ఆదివారం జరగనుందని ఆ ఛానల్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. ఈ సంగీత ప్రయాణంలో 14వ సీజన్‌గా ప్రారంభమైన సరిగమప ఛాంపియన్‌షిప్ తుదిపోరుకు సిద్ధమైందన్నారు. ఈ ఆదివారం, మే 14న ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్‌షిప్ గ్రాండ్ ఫినాలేలో విజేతలెవరో తేలిపోనుందనీ, ఛాంపియన్స్ మధ్య జరుగుతున్న ఈ పోరులో టైటిల్ విన్నర్ ఎవరో తెలుసుకోవాలంటే ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్న సరిగమప ఛాంపియన్‌షిప్ గ్రాండ్ ఫినాలే ఎపిసోడ్‌ని జీ తెలుగు ఛానల్లో తప్పకుండా చూడాలని కోరారు. జనవరి నుంచీ ప్రతి వారం తమ ప్రదర్శనలతో అలరిస్తున్న సరిగమప కంటెస్టెంట్స్ ఈ వారం మరిన్ని అద్భుత ప్రదర్శనలతో ప్రేక్షకులను మెప్పించేందుకు సిద్ధమయ్యారన్నారు. తుదిపోరులో తలపడేందుకు సిద్ధమైన కంటెస్టెంట్స్ మెంటర్స్ ఎంట్రీతో ప్రారంభమయ్యే ఈ వారం ఎపిసోడ్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుందనీ, ముఖ్య అతిథిగా ప్రముఖ సంగీతల దర్శకుడు మణిశర్మ హాజరవుతారన్నారు. ఎనర్జిటిక్ యాంకర్‌గా ప్రదీప్ వ్యవహరిస్తారని, హీరో అల్లరి నరేష్ తదితరులు పాల్గొంటారని చెప్పారు.

విద్యాహక్కు చట్టం అమలుకు చర్యలు

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డా.అపరాజితాసింగ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు క్షేత్ర అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి విద్యావ్యవస్థ, నాడు నేడు, ధాన్యం, మొక్కజొన్న సేకరణ, రీ సర్వే, పేదలందరికీ ఇళ్లు, ఆరోగ్యం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బడిఈడు పిల్లలందరూ బడిలో చేరి చదువుకోవాలని ఏ ఒక్కరు డ్రాప్ అవుట్‌గా మిగిలి ఉండరాదని, జిల్లాస్థాయి నుండి గ్రామ సచివాలయ స్థాయి వరకు సంపూర్ణ పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో 3 లేదా 4 రోజులు కచ్చితంగా పర్యటించాలని అప్పుడే అక్కడి సమస్యలు తెలుసుకోవడం వాటి పరిష్కారానికి మార్గం సుగమమవుతుందన్నారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు, డిఎల్‌డి ఓ లు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తహసీల్దార్లు తదితర క్షేత్రస్థాయి అధికారులు పాల్గొన్నారు.

భూరక్ష సర్వే రాళ్లు పాతే ప్రక్రియను పూర్తి చేయాలి

జిల్లాలో రీసర్వే పూర్తయిన గ్రామాలలో భూరక్ష సర్వే రాళ్లను పాతే ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి రాష్ట్ర భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ లతో కలసి పాల్గొన్నారు. రెండవ దశ గ్రౌండ్ ట్రూతింగ్ ప్రగతి, భూరక్ష సర్వే రాళ్ల పాతడం, భూహక్కు పత్రాల పంపిణీ ప్రగతిపై ఆయన సమీక్షించారు. జిల్లాలో రెండవ దశ గ్రౌండ్ ట్రూతింగ్ వంద శాతం పూర్తిచేశామని తెలుపుతూ రీసర్వే పూర్తయిన గ్రామాలలో కోర్టు వివాదాలు, అసైన్డ్ భూముల వారసత్వ సమస్యలు తలెత్తిన వాటికి భూరక్ష పత్రాలు పంపిణీ పెండింగ్లో ఉన్నట్లు సీసీఎల్ఏ కమిషనర్ కు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వంద గ్రామాలలో భూరక్ష సర్వే రాళ్ల పాతడం లక్ష్యం కాగా, 63 గ్రామాలలో సర్వే రాళ్లను పాతడం పూర్తయ్యిందని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, సర్వే ఏడీ గోపాల్ రాజా, కలెక్టరేట్ తహసీల్దార్ ఎం.హరనాథ్ పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన కలెక్టర్

ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎన్నో విద్యా కుసుమాలు ఈ ఏడాది పరిమళించాయిని, పదోతరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థిని విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి అనేకమంది విద్యార్థులకు ప్రేరణగా నిలిచారని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు ప్రశంసించారు. గురువారం సాయంత్రం కృష్ణాజిల్లా కలెక్టర్ ఛాంబర్ వద్దకు జిల్లా విద్యాశాఖధికారిణి తాహెరా సుల్తానా పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ఇరువురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను కలెక్టర్ వద్ద తీసుకువెళ్లారు. అవనిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆకుల ప్రేమ్ సాయి(592/600) బాగిశెట్టి కావ్యశ్రీ (586/600)లను ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆకుల లంకా శ్రీనివాసరావు, బావిశెట్టి లక్ష్మణరావులు పాల్గొన్నారు.

లక్షలు ఖర్చు చేసినా అందని సేవలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: 'నాడు-నేడు పథకం ద్వారా రాష్ట్రంలోని విద్యాలయాలన్నింటినీ సర్వాంగసుందరంగా తీర్చిదిద్ది, సకల సదుపాయాలూ అందేలా చూస్తాం' ఇది పాలకులు గత కొంతకాలంగా ఇస్తున్న ప్రకటన. ఇందుకు తగినట్లుగా రూ.లక్షల్లో నిధులు మంజూరైనా ఆస్థాయి సదుపాయాలు కొన్ని విద్యాలయాల్లో విద్యార్థులకు అందని ద్రాక్షగానే మారుతున్నాయనేది క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న నిజం. ఇదే గిరిజన విద్యాభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటైన గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో కనిపిస్తే...ఎవరు జవాబుదారీగా వ్యవహరిస్తారనే విషయం ప్రశ్నార్ధకంగా మారుతోంది. విస్సన్నపేటలో గిరిజన సంక్షేమశాఖ 2016-17 విద్యాసంవత్సరంలో బాలుర గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసింది. 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు గిరిజన విద్యార్థులకు ఇక్కడ వసతితో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వ సంకల్పం. నాడు అధికారులు విద్యాలయానికి సంబంధించిన భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు తాత్కాలికంగా ఒక భవనాన్ని నిర్మించి 3,4,5 తరగతుల విద్యార్థులకు మాత్రం ప్రవేశాలు కల్పించి, విద్యాబోధన ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు ఇక్కడ పూర్తిస్థాయిలో విద్యార్థులకు సదుపాయాల కల్పన, విద్యాబోధనపై పాలకులు దృష్టి సారించిన సందర్భం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం తాజాగా నాడు-నేడు పథకంలో భాగంగా రూ.45లక్షల నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించినా, ఇవి పైపై మెరుగులకు మినహా, సదుపాయాల కల్పనకు అక్కరకు రాని దుస్థితి ఏర్పడిందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థులు వసతి పొందే భవనం కూలేదశకు చేరి, పెళ్లలు ఊడిపుడుతున్నా ఈ భవనంలోనే వసతి పొందాల్సిన పరిస్థితి. ఇప్పటికీ విద్యార్థులు ఒకే గదిలో పగలు విద్య, రాత్రి బస ఏర్పాటు చేసుకోవలసిన దుస్థితి ఉంది. మరుగుదొడ్లు నిండిపోవటంతో మరుగు అవసరాలూ తీర్చుకోలేని దురవస్థ. తలుపులు, కిటికీలకు ఏర్పాటు చేసిన వలలు చిరిగిపోవటంతో దోమలబెడద కారణంగా పలువురు విద్యార్థులు అనారోగ్యం బారిన పడిన సందర్భాలు కొనసాగుతున్నాయి. క్రీడల్లో సత్తా చాటేందుకు ఉత్సాహవంతులైన విద్యార్థులు ఉన్నా, క్రీడాప్రాంగణం కరవయ్యింది. ప్రభుత్వం భోజనాల గదికి రూ.15లక్షలు వెచ్చించినా, అవి సద్వినియోగం కాకపోవటంతో నేలపైనే భోజన కార్యక్రమం. కడుపు నింపుకునేందుకు అవసరమైన ఆహారం అందించే సిబ్బందీ అరకొరగానే ఏర్పాటు. విద్యాలయ పర్యవేక్షణ పట్టించుకోవలసిన అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించటంతో అంతంతమాత్రపు పర్యవేక్షణే దిక్కవుతోంది. ఈ విషయమై జిల్లా గిరిజన సంక్షేమశాఖాధికారి ఎం.రుక్మాంగదయ్యను వివరణ కోరగా, ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు.

భవనాన్ని వెంటనే మరమ్మత్తులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మౌలిక సదుపాయాల కల్పన చేకూరే దిశగా రూ.1.5లక్షలతో అంచనాలు రూపొందించామన్నారు. పర్యవేక్షణ బాధ్యతలు చూసేందుకు పూర్తిస్థాయిలో అధికారులను ఏర్పాటు చేస్తామన్నారు.

స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను నూరు శాతం పూర్తి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : జిల్లాలో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను నూరు శాతం పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రీ సర్వే పనుల ప్రగతిలో భాగంగా జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం, భూ హక్కు పత్రాల పంపిణీ, సర్వేరాళ్ళ నాటే ప్రక్రియ, గ్రౌండ్ ట్రూతింగ్ అంశాలపై సీసీఎల్ఏ కార్యాలయం నుండి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కమీషనర్ సిద్ధార్థ జైన్ గురువారం జిల్లా కలెక్టర్లు, జేసీలు, సర్వే అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్‌లోని వీడియోకాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 25,834 సర్వే రాళ్ళను పాతే ప్రక్రియను నూరు శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో మొదటి విడతలో ఆరు మండలాల్లోని 14 గ్రామాల్లో సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను పూర్తి చేశామన్నారు. వీటిలో నందిగామ డివిజన్‌లోని జగ్గయ్యపేట మండలం షేర్‌మహమ్మద్ పేట, కంచికచర్ల మండలంలోని పరిటాల గ్రామం, తిరువూరు డివిజన్‌లో తిరువూరు మండలంలోని చిట్టెల, ఆంజనేయపురం, ముష్టికుంట్ల, వామకుంట్ల, గంపలగూడెం మండలంలోని అనుమోలులంక, గంపలగూడెం, కనుమూరు, చెన్నవరం, రాజవరం, వినగడప, తిరువూరు డివిజన్‌లో ఎ.కొండూరు మండలం మారేపల్లి గ్రామాల్లో మొదటి విడత సర్వే పూర్తి అయిన గ్రామాల్లో సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. భూహక్కు పత్రాల పంపిణీలో భాగంగా జిల్లాలో 11,604 పత్రాల పంపిణీకి నేటి వరకు 10,066 భూ హక్కు పత్రాలను పంపిణీ చేశామని, వివిధ కారణాలతో ఇంకా పంపిణీ చేయాల్సిన వాటిని త్వరితగతిన పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ పీ.సంపత్ కుమార్, జిల్లా సర్వే అధికారి కే.సూర్యారావు పాల్గొన్నారు.